
# దొంగ

సముద్రాల బాలయ్య



రాత్రి నుండి ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షం తెలతెలవారుతుండగా వెలిసింది.

అయినా ఆకాశం యింకా దుఃఖం దిగ మింగుతోన్న మబ్బులతోనే నిండివుంది.

నరాలుకొరికే చలిగాలి—అడుగు బయట వెయ్యాలంటేనే అసహ్యంకల్గించే చిత్తడినేల—ప్రయాణం చెయ్యాలనుకుంటేనే భయంగా వుంది నాకు.

కాని తప్పదు!

స్వెట్టరేసుకుని—మఫ్లర్ చుట్టి—సూట్‌కేస్ తీసుకుని మెల్లిగా బయల్దేరేను!

ఒకటికి రెండు రూపాయలు ఎక్కువ యిచ్చేందుకు ఒప్పుకొని ఆటోలో బస్టాండు చేరుకున్నాను.

రాత్రి కురిసిన వర్షంవల్ల బస్టాండు మరింత గందరగోళంగావుంది.

టిక్కెట్టుతీసికొని మావూరి బస్ నిలబడే చోటికి చేరుకున్నాను. బెంచీమీద కూర్చుందా మనుకునేంతలో ఏదో అల్లరి!

అటువేపు చూసేను!

ఎదురుగా విజయవాడవెళ్ళే బస్‌నిలబడే చోట కోలాహలంగావుంది.

"దొంగ! దొంగ!! పట్టుకోండి! పట్టుకోండి!! పర్స్ కాజేసేడు! పట్టుకోండి" ఒకరిద్దరు గట్టిగాఅరుస్తూ ఒక పాతికేళ్ళ యువకుని వెంటపడ్డారు.

వాళ్ళవెంట మరో పాతికమంది కుతూహలంగా పరుగుతీసేరు.

సంగతేమిటో అర్థమైపోయింది.

ఆ యువకుడు నాముందునుండే అరక్షణంలో మెరుపులా దూసుకుపోయేడు. వెంట తరుముతున్నవాళ్ళుకూడ తక్కువతిన్నవారు కాదు! విడిచిపెట్టకుండా పెరిగెడుతున్నారు.

పాపం! ఆ యువకునికి దురదృష్టం ఎదురయ్యింది. కోటగోడలావున్న డిపోకాంపౌండ్ వాల్ అతణ్ణి అడ్డగించేసింది.

—ఎటుపోవాలో క్షణం అతనికి తెలియలేదు!

వెనక్కి తిరిగి చూసేడు!

జనం ప్రవాహంలా అతనివైపు దూసుకొస్తున్నారు! అంతే! గోడమీదకు ఎక్కబోయి కుప్పలా కూలిపోయేడు. అతన్ని వెంబడించిన గళ్ళలుంగీవాలా అతన్ని సమీపించేడు. అతనితోపాటు మరో యిద్దరూ!

గళ్ళలుంగీవాలా ఆ యువకుణ్ణి దొ...తన్నేడు.

అసలే గోడదూకటంలో కాలు బెణికిన అతను ఈ తన్నుకి ప్రాణాలుకదిలిపోవటంతో 'అమ్మా' అంటూ హృదయ విదారకంగా అరిచేడు!

"అమ్మా అంటావురా బద్మాష్! ఎవడబ్బ సొమ్మనుకున్నావురా లుచ్ఛే!" అంటూ మరొక తన్నుతన్నేడు.

ఆవెంటనే జనం తలొకదెబ్బావేసేస్తున్నారు

ఆగుంపులో అతనేం అవుతున్నదీ ఎవరికీ అర్థంకావటంలేదు! కాస్సేపటికి జనం పల్చబడ్డారు!

ఆ యువకుడు సొమ్మసిల్లి ప్రాణంపోయినట్లు పడివున్నాడు. గళ్ళలుంగీవాలా అదేం గమనించనట్లు అతని జేబులో పర్సుతీసికొని "హమ్మయ్య! నా పర్స్ మళ్ళీదొరికింది!" అని దాన్ని ముద్దుపెట్టుకొని కదలిపోయేడు.

జనంలో అప్పుడు స్పృహవచ్చింది.

'కొంపతీసి వీడు చచ్చిపోలేదుకదా!' అని గుసగుసలాడేరు! అప్పుడుకాని వాళ్ళేం చేసేరో—ఎంత అమానుషత్వంగా కొట్టేరో అర్థంకాలేదు!

'ఒకవేళ వీడుచచ్చిపోతే?' ఎవరో సందేహం వెలిబుచ్చేరు.

"పదండి పదండి! మనకొస్తుంది లేనిపోని తద్దినం!" జనం తప్పుకున్నారు.

అతన్ని చూస్తుంటే నాలో జాలిలాంటిది కలిగింది!

కాస్సేపటికి జనం పల్చబడ్డారు! ఆ యువకుడు సొమ్మసిల్లి ప్రాణం పోయినట్లు పడివున్నాడు గళ్ళలుంగీవాలా అదేం గమనించనట్లు అతని జేబులో పర్సుతీసికొని హమ్మయ్య! నా పర్స్ మళ్ళీ దొరికింది! అని దాన్ని ముద్దు పెట్టుకొని కదలిపోయేడు జనంలో స్పృహ వచ్చింది



చేసింది తప్పే! కాదనను! కావాలని ఎవరు తప్పుచేస్తారు? పరిస్థితులలా దిగజార్చి వుంటాయి! దొంగనైనా యింతదారుణంగా శిక్షించేహక్కు జనానికెక్కడుంది? నాహృదయం బాధగా మూల్గింది.

దగ్గరగా వెళ్ళేను.

పాపం ఆ యువకుని ముక్కులోంచి రక్తం స్రవిస్తోంది!

పక్కనేవెళ్తున్న సోడాబండిని కేకేసి ఓ సోడా కొట్టించి ముఖంమీద చిలకరించేను!

కాస్సేపటికి తలకొంచెం కదల్చి కళ్ళు తెరిచేడు!

నన్ను అనుమానంగా భయంగాచూసేడు!

నేను చిరునవ్వు నవ్వేను!

అతనికి ధైర్యంవచ్చింది.

నావైపు కృతజ్ఞతగా చూసేడు.

మెల్లగా చేయిఅందించి అతడు లేవటానికి సాయంచేసేను!

అతను నన్ను ఆసరాచేసుకొని నడుస్తున్నాడు.

ఇద్దరం కాంటిన్‌వైపు నడిచేం!

కేంటిన్‌లో రెండుకప్పుల కాఫీ ఆర్డరిచ్చి అతనివేపు చూసేను! అతను తలవంచుకునే వున్నాడు.

ఆముఖంలో చెప్పలేని దైన్యం!

కాఫీ రాగానే 'త్రాగు' అన్నాను.

అతను బెరుగ్గా నావైపుచూసేడు.

"ఫర్వాలేదు త్రాగు!" అన్నాను.

కాఫీత్రాగటం పూర్తిచేసి సిగరెట్ వెల్గించి మెల్లిగా అన్నాను.

'చూడు బాబూ! దొంగతనం తప్పుకదూ!'

అవునన్నట్లు తలవూపేడు.

"తెలిసికూడ చేసేవా? నీవు చేసినపనివల్ల అవతలవ్యక్తి ఎంత యిబ్బందులపాలవుతాడో తెలుసా? ఒక్కొక్కసారి ఆసొమ్మువల్ల ఒక పెళ్ళి ఆగిపోవచ్చు! ఒక నిరుపేద కష్టార్జితమైతే అతను గుండెఆగి మరణించవచ్చు! ఆ సొమ్ము పోయినకారణంగా ఒక మనిషి మందులులేక ఆసుపత్రిలో మరణించవచ్చు!— ఇలా ఎన్నెన్ని విధాలగానో నీవు చేసినపని ఎదుటవాణ్ణి బాధిస్తుంది. —పోనీ దీనివల్ల నీకుమాత్రం ఏంఒరిగింది! నల్గురిలో తన్నులు. అవమానం! ఇలాంటి నీచమైన దొంగతనం మానేయరాదూ! ఏదైనా పనిచేసుకోరాదూ!"

అతను దీర్ఘంగా నిట్టూర్చేడు!

"ఇంతకూ నేను దొంగనని మీరెలా అనుకున్నారు?"

అతని ప్రశ్నకు నేను అదిరిపడ్డాను.

# భావచిత్రాలు


## స్త్రీ



పి.వి. సాయి

నీ జీవితం ఒక యజ్ఞం
లాంటిది
అందులో స్త్రీ హోమం
లాంటిది
ఆజ్యం పోస్తే పోసావు,
వెంటనే విసురు.
లేకపోతే ఆ పొగ
నీ కళ్ళవెంట నీరు కారి
పిస్తుంది.

## ప్రశ్న



కన్నెగులాబి విరియాలనుకుంది
బంగారు భవిష్యత్తు నూహించి—
కానీ—గమనించలా తనచుట్టూ
వున్న
ముళ్ళ కంచెల్ని
మొగ్గలో నను సిగ్గులు నింపి
రేకు విచ్చుకుంది రోజా!
రేకు విచ్చి— పువ్వివిరిసి
రేకు రేకు రాల్చుకుంది—
వాలిన తుమ్మెదలన్నీ
తన మకరందం గ్రోలేస్తే!
మరి తనెవ్వరికీ అపకారం
చెయ్యలేదే?
యేమిటి యీ దారుణం?
యెవ్వరు యీ ఘోరాలకి
కారణం?

## లేడి



సాయి

సమాజం....
మొరిగే కుక్కలాంటిది!....
భయపడి పరిగెడితే....
వెంటపడి తరుముతుంది....
ధైర్యంగా నిలబడితే....
తోకముడిచి పరుగెడుతుంది..!

## జీవితం



వెలిగించిన సిగరెట్ జీవితం
నిజంలా—
తరుముకొచ్చే
నిప్పు!
ఈ సంరంభంలో
చివరకు మిగలేవి
నుసి అనుభవాలు,
చేదు జ్ఞాపకాలేకాదు....
తృప్తి—
అనే ఆత్మఘోష్ కూడా! ❋

---

"అంటే....యిప్పుడు చూసిందంత అబద్ధ మంటావా?"

"అవును!" అతను దృఢంగా అన్నాడు.

"మరి ఆ పర్స్ సంగతి?"

అన్నా నేను దొంగని కాదు.

"అది నా కష్టార్జితం! నా నెల జీతం!"

"మరి దొంగ దొంగ అంటూంటే—నిబ్బరంగా నిలబడక ఎందుకలా పరుగుతీసేవ్?"

అతని కళ్ళనుండి అశ్రువులు రాలుతున్నాయి

"సార్! అదంతా మానాన్న చేసిన పాప ఫలం! మానాన్న జేబుదొంగలముఠాలో పని చేసేవాడు! ఇలాగే ఒకనాడు పట్టుబడి జనం చేత చావుదెబ్బలుతిని హాస్పిటల్లో చచ్చిపోయేడు.

మానాన్న జీవితం నాకొక గుణపాఠమైంది. నేను నిజాయితీగానే జీవించాలనుకున్నాను. అష్టకష్టాలుపడి ఒకధాన్యం మిల్లులో నెలజీతం కూలీగాచేరేను.

కాని మానాన్న పనిచేసిన దొంగలముఠా వాళ్ళు నన్ను వదలలేదు. తమలో కలుపుకోవాలని ఎన్నో ప్రయత్నాలుచేసేరు. నేను వినలేదు. చివరకు ఒప్పుకోకపోతే నన్ను చంపేస్తామని బెదరించేరు! దాంతో నాలో భయం మొదలైంది.

ఒకటో తారీఖు ముందుగానే మా అమ్మని—తమ్ముణ్ణీ రహస్యంగా ఊరుపంపించేసేను. నేనుకూడ వెళ్ళిపోవాలని నిశ్చయించుకొని బస్టాండుకివచ్చేను!

కాని....వాళ్ళు నన్ను పసిగట్టేసేరు! ఆ గళ్ళలుంగీవాలా, ఆ సూట్‌వాలా దొంగల ముఠావాళ్ళే! 'దొంగ దొంగ' అని నావెంట పడ్డారు! నేను భయపడి పరిగెత్తేను! చివరకు దొరికిపోయేను!" అతను ఇంకా ఏదో చెప్పబోతూనే 'అమ్మా' అని అరచి క్రింద పడిపోయేడు

అతని వెన్నులో బాకు దిగబడింది.

జరిగిన అనర్థం తెలుసుకునే లోపునే కాంటిన్‌దాటిన గళ్ళలుంగీవాలా ఆటోఎక్కి వేగంగాపారిపోవటం అరక్షణంలో జరిగిపోయింది.

నేలమీద పడిపోయిన యువకుడు "సార్! మా అమ్మా తమ్ముడు........" అంటూ ఏదో చెప్పబోయి నేలకొరిగిపోయేడు. అతని ప్రాణాలు అనంతవాయువుల్లో కలసిపోయేయి. ❋